సాక్షి పార్వతీపురం మన్యం

ఆదివారం । 10 । సెప్టెంబర్ । 2023



కనులపండువగా కోడూరుమాత యాత్ర

కోడూరుమాత యాత్రకు భక్తులు పోటెత్తారు. భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. - IIలో



ఆక్రమణపై ఆర్‌డీఓ ఆరా!

దత్తిరాజేరు మండలం మర్రివలస కొండ వెనుక భాగంలో ఆక్రమణలపై ఆర్‌డీఓ ఆరా తీశారు. - IIలో



సానుభూతి కోసం.. టీడీపీ పాట్లు

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడిని అవినీతి కేసులో సీఐడీ అధికారులు శనివారం అరెస్టు చేశారు. సానుభూతి కోసం పార్టీనాయకులు రెడ్డెక్కారు. - IIలో



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

పార్వతీపురం మన్యం జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 8977519109 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
పాలకొండ	రూ. 580/-
కురుపాం	రూ. 775/-
పార్వతీపురం	రూ. 880/-
సాలూరు	రూ. 780/-

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

10-09-2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

న్యూస్‌రీల్

కాఫీ తోటల సాగుకు పాచిపెంట ఏజెన్సీ అనుకూలం



సామల రమేష్ అరకు కాఫీబోర్డు సీనియర్ లైజన్ ఆఫీసర్

సాలూరు: కాఫీ తోటల సాగుకు పాచిపెంట ఏజెన్సీ అనుకూలమని అరకు కాఫీబోర్డు సీనియర్ లైజన్ ఆఫీసర్ సామల రమేష్ తెలిపారు. సాలూరు పట్టణంలో స్థానిక విలేకరులతో ఆయన శనివారం మాట్లాడారు. 2018-19 సంవత్సరాల్లో ఈ ప్రాంతంలో సర్వే చేశామని, ఇక్కడి వాతావరణం కాఫీ పంట సాగుకు అనుకూలంగా ఉన్నట్టు గుర్తించామన్నారు. ఐటీడీఏ అధికారులతో మరలా సర్వేచేసి ఇక్కడ సాగును ప్రారంభిస్తామని తెలిపారు. సముద్రమట్టానికి 800-1000 కి.మీ ఎత్తులో ఈ ప్రాంతం ఉండడం, 25 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కావడం, వర్షపాతం ఏడాదికి 60-80 రోజుల్లో 1000-1500 మి.మీ. నమోదు కావడం వంటి సానుకూలాంశాలు ఉన్నాయని వివరించారు. పాచిపెంట మండలం శతాబిలో సోమురు అనే రైతు గతంలో కాఫీ పంటలను సాగుచేశారన్నారు. కాఫీ తోటల్లో అంతర పంటలుగా మిరియాల పంటను సాగుచేయవచ్చన్నారు. దీని వల్ల ఎకరాకు రూ.70 వేల నుంచి రూ.80 వేల వరకు అదనపు ఆదాయం వస్తుందన్నారు. అరకులో 2,045 ఎకరాల్లో సుమారు 2 లక్షల మంది రైతులు కాఫీ తోటలు సాగు చేస్తున్నారని తెలిపారు.

అటవీ సంపదను పరిరక్షించాలి


- విశాఖ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు శ్రీకాంత్‌నాథ్‌రెడ్డి
- మన్యంలో సుడిగాలి పర్యటన



సిబ్బందికి సూచనలిస్తున్న చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు

సీతంపేట: అటవీసంపద పరిరక్షణకు ప్రతిఒక్కరూ చర్యలు తీసుకోవాలని విశాఖరేంజ్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు శ్రీకాంత్‌నాథ్‌రెడ్డి అన్నారు. సీతంపేట మన్యంలో అటవీప్రాంతాన్ని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నబగ్గ టేకుప్లాంటేషన్‌ను సందర్శించి అక్కడ బేస్‌క్యాంపును ప్రారంభించారు. అటవీ వనాలను పరిశీలించారు. చెట్లు ఏఏ రకాలు ఉన్నాయి?, ఫారెస్టు పరిధి ఎంత విస్తీర్ణంలో ఉందనేది చూశారు. ఇక్కడ చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి ప్రతిపాదనలు ఉండడంతో ఎక్కడ ఏర్పాటుచేస్తే బాగుంటుందనేది చూశారు. అనంతరం దోనుబాయి రిజర్వ్ బీట్‌కు వెళ్లారు. అక్కడ గుగ్గిలం, టేకు తోటలను చూశారు. సిబ్బందికి పలు సూచనలిచ్చారు. ఇక్కడ విలువైన చెట్లు ఉన్నందున కాపాడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. కార్యక్రమంలో శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం డీఎఫ్‌ఓలు నిషా కుమారి, ప్రసూన, అటవీరేంజర్లు, బీట్ ఆఫీసర్ దాలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

రాజాం రోడ్డు పనులు ప్రారంభం



పొక్లెయిన్‌తో రోడ్డు పనులు చేస్తున్న దృశ్యం

రేగిడి: రాజాం జీఎంఆర్ ఐటీ నుంచి సంకిలి వరకు రూ.9 కోట్ల వ్యయంతో చేపట్టిన డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. మండలంలోని బూరాడ జంక్షన్ నుంచి రోడ్డుకు ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్, రోడ్డు విస్తరణ లైనింగ్ పనులను శనివారం చేపట్టారు. ఆర్‌అండ్‌బీ ఏఈ నాగభూషణరావు పనులను పర్యవేక్షిస్తున్నారు.

అడ్డంగా దొరికిన చంద్రబాబు



ప్రజాధనాన్ని వివిధ రూపాల్లో లూటీ చేసిన మాజీ సీఎం చంద్రబాబునాయుడు చట్టానికి చిక్కారు. దర్యాప్తు సంస్థల విచారణలో అవినీతి బట్టబయలు కావడంతో సీఐడీ అధికారులు శనివారం అరెస్టు చేశారు. ఇన్నాళ్లూ వ్యవస్థలను మేనేజ్ చేస్తూ... స్టేలు తెచ్చుకుంటూ తప్పించుకు తిరుగుతున్న చంద్రబాబు అరెస్టు కావడంతో చట్టం తన పని చేసిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. తప్పుచేస్తే ఎంతటివారికైనా శిక్షతప్పదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రజాధనం లూటీ చేసి తిరిగి బుకాయించడం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ అమాయకులను ఆందోళనకు ఉసిగొల్పడం.. కేసుల్లో ఇరికించే ప్రయత్నాలు చేస్తున్న చంద్రబాబు, లోకేశ్‌ల తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

– పార్వతీపురం/వీరఘట్టం/జియ్యమ్మవలస

చంద్రబాబు అరెస్టు ప్రజాస్వామ్యబద్ధం



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజాధనాన్ని లూటీచేసి ఇన్నాళ్లకు చట్టానికి చిక్కారు. అప్పట్లో స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో పెద్ద స్కామ్‌కు పాల్పడ్డారు. జీఎస్టీ, ఇంటిలిజెన్స్, ఐటీ, ఈడీ, సెబీ వంటి ఏజెన్సీల దర్యాప్తు ప్రజాధనం లూటీ అయినట్టు బయటపడింది. అప్పట్లో స్కిల్‌డెవలప్‌మెంట్ ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.3,356 కోట్లుగా పేర్కొన్నారు. ఇందులో ప్రభుత్వం వాటా 10 శాతం అని, 90 శాతం సీమెన్స్ పెట్టుకుంటుందని నమ్మించారు. సీమెన్స్ నుంచి రావాల్సిన గ్రాంట్ ఇన్ ఎయిడ్‌గా ఒక్క పైసా కూడా రాకుండానే ఐదు దఫాలుగా ప్రభుత్వం నుంచి రూ.371 కోట్లు విడుదల చేశారు. దీనిపై అప్పటి ఆర్థికశాఖ అధికారులు కొర్రీలు పెడితే విడుదల చేయాలని ఆనాడు చంద్రబాబే ఆదేశాలు ఇచ్చారు. ఈ విషయంపై ప్రభుత్వ అధికారులే కాకుండా సీమెన్స్ సంస్థ ప్రతినిధులు కూడా ఇంటర్నల్ ఎంక్వైరీ చేసి 164 సీఆర్‌పీసీ కింద ఏకంగా మెజిస్ట్రేట్ ముందు వాంగూల్మం ఇచ్చారు. తమ కంపెనీలో పనిచేసే సుమన్ బోస్ అనే వ్యక్తి మేనేజ్‌మెంట్‌కు గానీ, లీగల్ టీమ్‌కు గానీ సంప్రదించలేదని కోర్టుకు తెలిపారు. ఈ డబ్బులు 70కి పైగా షెల్ కంపెనీల ద్వారా చేతులుమారిందని, ప్రజాధనం లూటీకి చంద్రబాబునాయుడును బాధ్యుడిగా విచారణ అధికారులు గుర్తించారు.

– పాలవలస విక్రాంత్, ఎమ్మెల్సీ

రాష్ట్రంలోనే అతిపెద్ద ఆర్థిక నేరస్తుడు చంద్రబాబు



రాష్ట్రంలోనే అతిపెద్ద ఆర్థిక నేరస్తుడు చంద్రబాబే అని సాక్ష్యాధారాలతో కేంద్ర దర్యాప్తు సంస్థ అధికారులు బట్టబయలు చేశారు. సీఐడీ అధికారులు ప్రజాస్వామ్యబద్ధంగానే చంద్రబాబును అరెస్టు చేశారు. ప్రజాధనాన్ని లూటీ చేయడం తప్పుకాదా?. కేంద్ర దర్యాప్తు సంస్థలు చేస్తున్న విచారణను రాష్ట్ర ప్రభుత్వానికి ఆపాదిస్తూ లేనిపోని ఆరోపణలు చేయడం తగదు. వాస్తవమేమిటో తెలుసుకోవడం మంచిది. 2014లోనే స్కామ్‌కు చంద్రబాబు తెరతీశారు. జీఎస్టీ అధికారుల విచారణతో ఇప్పుడు గుట్టురట్టయింది.

– విశ్వాసరాయి కళావతి, పాలకొండ ఎమ్మెల్యే

ప్రజాధనం పక్కదారి



ప్రజాధనం రూ.371 కోట్లను పక్కదారిపట్టించారు. దీనికి మాజీ సీఎం నారాచంద్రబాబునాయుడు కారణమని కేంద్రదర్యాప్తు సంస్థ అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. నిజాలు రాబట్టేందుకు అరెస్టు చేశారు. వాస్తవంగా 2014లో అధికారం చేపట్టిన రెండు నెలలకే స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌కు ఆయన ఊపిరిపోశారు. ఆర్థికశాఖ అధికారులను తప్పుదారి పట్టిస్తూ.. నిధులు కేటాయించారు. చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నిధులు మంజూరు చేస్తున్నట్టు అప్పటి ఫైనాన్సియల్ సెక్రటరీ నోట్‌ఫైల్‌పై రాశారు. డబ్బులు హవాలా మార్గంలో తరలించినట్టు అధికారుల విచారణలో వెల్లడైంది. తప్పుచేసిన వారు చట్టం నుంచి తప్పించుకోలేరని రుజువైంది.

– అలజంగి జోగారావు, పార్వతీపురం ఎమ్మెల్యే

చంద్రబాబు అవినీతి గుట్టురట్టు



జీఎస్టీ అధికారుల విచారణలో స్కిల్‌డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో మాజీ సీఎం చంద్రబాబునాయుడు అవినీతి గుట్టు రట్టయింది. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రజాధనాన్ని లూటీ చేసినందునే సీఐడీ అధికారులు అరెస్టు చేశారు. రాజకీయ కక్షతోనే అరెస్ట్ చేశారని ప్రతిపక్ష పార్టీలు, టీడీపీ నేతలు, ఎల్లో మీడియా పేర్కొనడం హాస్యాస్పదం. స్కిల్ డెవలప్‌మెంట్ పేరిట అనేక షెల్ కంపెనీలు స్థాపించి అడ్డదారుల్లో రూ.371 కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారు. అత్యాశకు పోయి చెల్లించిన జీఎస్టీని తిరిగి పొందడానికి రిటర్న్స్ దాఖలు చేయగా.. ఆ అధికారులకు అనుమానం వచ్చి విచారణ చేయడంతో స్కామ్ బయటపడింది. నేను నిప్పు, నిజాయతీపరుడునని చెప్పుకుని తిరిగే చంద్రబాబు చట్టానికి అడ్డంగా చిక్కాడు. అందుకే పార్టీ నేతలు స్పందించడంలేదు.

– మజ్జి శ్రీనివాసరావు, జెడ్పీ చైర్మన్, విజయనగరం

చట్టం తనపని తాను చేసుకుపోతుంది



మాజీ సీఎం చంద్రబాబునాయుడు అవినీతికి పాల్పడ్డారు కాబట్టే సీఐడీ అధికారులు అరెస్టు చేశారు. చట్టం తనపని తాను చేసుకుపోతోంది. తప్పు చేసిన వారు ఎవరైనా దానికి సమానమే. చట్టానికి ఎవరూ అతీతులు కాదు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో స్కామ్ జరగలేదని చంద్రబాబునాయుడు చెప్పగలరా?. తప్పు చేసి చేయలేదని అబద్ధాలు ఆడడం చంద్రబాబుకు అలవాటే.

– పుష్పశ్రీవాణి, కురుపాం ఎమ్మెల్యే

వైద్యకళాశాల జిల్లా ప్రజలకు వరం



వైద్య విద్యార్థులతో మాట్లాడుతున్న వైద్యారోగ్యశాఖ మంత్రి విడదల రజని

- ప్రైవేటు వైద్య కళాశాలలకంటే మిన్నగా నిర్మాణం
- ఈనెల 15న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వైద్య కళాశాలను ప్రారంభిస్తారు
- రూ.8,500 కోట్ల ఖర్చుతో రాష్ట్రంలో 17 వైద్య కళాశాలల ఏర్పాటు
- రాష్ట్ర మంత్రులు విడదల రజని, బొత్స సత్యనారాయణ



వైద్య విద్యార్థులు

విజయనగరం ఫోర్ట్: వైద్య కళాశాల జిల్లాలో ఏర్పాటు కావడం జిల్లా ప్రజలకు వరమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని పేర్కొన్నారు. జిల్లా ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేస్తూ ఈ నెల 15వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఇక్కడి నుంచే రాజమండ్రి, మచిలీపట్నం, నంద్యాల, ఏలూరులోని వైద్య కళాశాలలను వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారన్నారు. మంత్రులు ఇద్దరూ గాజులరేగలోని ప్రభుత్వ వైద్య కళాశాలను శనివారం సందర్శించారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్మించిన బయో కెమిస్ట్రీ, అనాటమీ, హిస్టలాజీ ల్యాబ్‌లను పరిశీలించారు. అనంతరం లెక్చరర్ గ్యాలరీని పరిశీలించారు. వైద్య విద్యార్థులతో ముచ్చటించారు. వైద్యకళాశాలలో వసతులు, విద్యాబోధన, హాస్టల్ సౌకర్యంపై ఆరా తీశారు. సౌకర్యాలు బాగున్నాయని విద్యార్థులు చెప్పడంతో సంతోషించారు. వైద్య విద్య అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కళాశాలను నిర్మిస్తున్నట్టు వెల్లడించారు. ప్రైవేటు కళాశాలల కంటే మిన్నగా మౌలికవసతులు కల్పించామన్నారు. వైద్య విద్యను చేరువచేస్తూ రాష్ట్రంలో 17 వైద్య కళాశాలలను సుమారు రూ. 8,500 కోట్ల ఖర్చుతో నిర్మించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నడుంబిగించారన్నారు. దీనిలో భాగంగా తొలివిడత నిర్మాణం పూర్తయిన ఐదు వైద్యకళాశాలల్లో ఈ ఏడాది నుంచి తరగతులు ప్రారంభమయ్యాయన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ ఎంతో కష్టపడి మెడికల్ సీట్లు సాధించిన విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నేరవేర్చాలని పిలుపునిచ్చారు. కళాశాలలో చేరిన మొదటి బ్యాచ్ విద్యార్థులకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. రాష్ట్రానికి ఎక్కువ వైద్య కళాశాలలను తెచ్చినందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి పేరు వస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వి.టి.కృష్ణబాబు, ఏపీఎంఎస్ ఐడీసీ ఎం.డి.మురళీధరరెడ్డి, కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ ఎం.దీపిక, జేసీ మయూర్‌అశోక్, వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. పద్మలీల, సూపరింటెండెంట్ డాక్టర్ అప్పలనాయుడు, డీఎంహెచ్‌ఓ డాక్టర్ భాస్కరరావు, ఆర్డీఓ సూర్యకళ పాల్గొన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్లను ప్రారంభించండి

విజయనగరం ఫోర్ట్:

జిల్లాలోని ప్రభుత్వ వైద్యకళాశాల ప్రారంభోత్సవానికి ఈ నెల 15న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి రానున్నారని, పర్యటన ఏర్పాట్లను వెంటనే ప్రారంభించాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ దీపికతో కలిసి జేఎన్‌టీయూ కూడలి వద్ద ఉన్న హెలిప్యాడ్ ప్రాంతాన్ని సందర్శించారు. కార్యక్రమంలో జేసీ మయూర్ అశోక్ పాల్గొన్నారు.



హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన

ఏనుగుల సంచారంపై అప్రమత్తతే ప్రధానం

కురుపాం: ఏనుగుల గుంపు నుంచి విడిపోయిన ఏనుగు 'హరి' ప్రస్తుతం కురుపాం మండలం బోడుకొండ రిజర్వ్ ఫారెస్టులో ఉందని జిల్లా అటవీ అధికారి జీపీపీ ప్రసూన శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కొత్త బల్లుకోట, బల్లుకోట, టేకరఖండి, రావాడ, లక్ష్మీపేట, పెళ్లివలస, మంత్రజోల, మర్రిగూడ, సర్యానగరం, గొటువాడ గ్రామాల్లో సంచరించే అవకాశాలు ఎక్కుగా ఉన్నాయని, ఆయా ప్రాంతాల ప్రజలు, ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాత్రులు కురుపాం-గుమ్మలక్ష్మీపురం ప్రధాన రహదారిని దాటే అవకాశం ఉంటుందని, ప్రయాణికులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మిగిలిన ఏడు ఏనుగులు కల్లికోట ముంపుడు ప్రాంతంలో ఉన్నాయని, పాలకొండ ప్రాంతం నుంచి వచ్చిన నాలుగు ఏనుగులు కురుపాం రేంజ్ జరడ గ్రామం వద్ద ఉన్నట్టు ప్రకటనలో తెలిపారు. పంట నష్టపోయిన రైతులు నష్టపరిహారం కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు.

లోక్ అదాలత్‌లో 14,864 కేసుల పరిష్కారం



లోక్‌అదాలత్ నిర్వహిస్తున్న జూనియర్ జడ్జి రమ్య

- కేసుల పరిష్కారానికి లోక్‌అదాలత్ చక్కని వేదిక
- జిల్లా జడ్జి సాయికల్యాణ్ చక్రవర్తి



కక్షిదారులకు భోజనాలు వడ్డిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి కల్యాణ్‌చక్రవర్తి

సాక్షి ప్రతినిధి, విజయనగరం: రాజీయే రాజమార్గమని, జాతీయ లోక్‌అదాలత్‌లో కేసులను పరిష్కరించుకుంటే వ్యయప్రయాసలు తప్పుతాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవా సంస్థ చైర్మన్ బి.సాయికల్యాణ్ చక్రవర్తి అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో ఆయన మాట్లాడారు. లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకుంటే శాశ్వత పరిష్కారం లభిస్తుందని, అప్పీల్ చేసుకునేందుకు కూడా అవకాశం ఉండదన్నారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలోని కోర్టుల్లో నిర్వహించిన లోక్‌అదాలత్‌ల ద్వారా 14,864 కేసులు పరిష్కరించినట్టు వెల్లడించారు. అత్యధికంగా 209 మోటార్ ప్రమాదబీమా కేసులను పరిష్కరించి రూ.3,64,76,626 మొత్తాన్ని కక్షిదారులకు అందజేసినట్టు తెలిపారు. కేసుల నుంచి 40,222 మంది కక్షిదారులకు ఉపశమనం లభించిందన్నారు. కార్యక్రమంలో జడ్జిలు జి.రజని, ఎస్.దామోదర్‌రావు, సికిందర్‌బాషా, ఎమ్.మీనాదేవి, కె.నాగమణి, బీహెచ్‌వీ లక్ష్మీకుమారి, బిరమ్మ, కె.మోహిడెన్ జమూరుత్ బేగం, సీహెచ్ దామోదరరామ్మోహనరావు పాల్గొన్నారు. కక్షిదారులకు మధ్యాహ్నభోజన సదుపాయం కల్పించారు.

జాతీయ లోక్‌అదాలత్‌లో పరిష్కరించిన కేసులు ఇలా...

కోర్టు	రాజీ అయిన కేసుల సంఖ్య
విజయనగరం	3.537
పార్వతీపురం	2,056
బొబ్బిలి	2,437
సాలూరు	1605
శృంగవరపుకోట	1088
గజపతినగరం	805
చీపురుపల్లి	1297
కొత్తవలస	1194
కురుపాం	308



క్లుప్తంగా

రైలు ఢీకొని ఒకరి మృతి

బాడంగి: మండలంలోని డొంకినవలస – బొబ్బిలి రైల్వేస్టేషన్ల మధ్యలో ఎత్తుఖానా దాటిన తరువాత 441 మైలురాయి వద్ద రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి శుక్రవారం సాయంత్రం మృతి చెందినట్టు రైల్వే పోలీసులు శనివారం తెలిపారు. మృతుడికి 50 నుంచి 55 మధ్య వయసు ఉంటుందని, మెడలో జంధ్యం, చేతికి రాఖీ ఉన్నాయని చెప్పారు. మృతదేహానికి కొద్ది దూరంలో విశాఖకు చెందిన సిల్వర్, జ్యులరీ పేరుతో చేతి సంచి ఉన్నట్టు రైల్వే పోలీసులు తెలిపారు. కాలికి గాయమై బ్యాండేజీ కూడా ఉందని, తెలుపు, నలుపు, ఎరుపు రంగు కలిగిన గడుల హాఫ్ హ్యాండ్ షర్ట్, గోధుమ రంగు ఫ్యాంట్‌తో ఉన్నట్టు తెలిపారు. మృతదేహాన్ని స్థానిక సీహెచ్‌సీకి తరలించి, భద్రపరిచామని, ఆచూకీ తెలిసిన వారు 94410 13330 నంబరుకు సంప్రదించాలని సూచించారు. డొంకినవలస స్టేషన్‌మాస్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని విజయనగరం రైల్వే ఎస్‌ఐ శ్రీనివాసరావు తెలిపారు.

సీతంలో డ్రోన్ టెక్నాలజీ ఇన్నోవేషన్ సెంటర్



ఐసీడీటీ సీఈఓ సత్కరిస్తున్న సీతం డైరెక్టర్ డాక్టర్ శశిభూషణరావు

విజయనగరం టౌన్: సీతంలో డ్రోన్ టెక్నాలజీ ఇన్నోవేషన్ సెంటర్ స్థాపనకు ఇన్నోవేషన్ సెంటర్ ఫర్ డ్రోన్ టెక్నాలజీస్ (ఐసీడీటీ)తో పరస్పర అవగాహన ఒప్పందానికి శనివారం చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఎమ్.శశిభూషణరావు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలోనూ, రవాణా సౌకర్యాలు లేని చోట రవాణాకు సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్స్, రక్షణ శాఖ, ఆరోగ్య రంగం, రైల్వే తదితర రంగాల్లో ఎంతో ఉపయుక్తమన్నారు. ఇన్నోవేషన్ సెంటర్ సీఈఓ వెంకట సతీష్ మాట్లాడుతూ సెంటర్ స్థాపించడం ద్వారా విద్యార్థులకు డ్రోన్ టెక్నాలజీపై శిక్షణ ఇవ్వడంతో పాటూ ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్ట్‌లు, ప్రాంగణ నియామకాలకు అవకాశాలు కల్పిస్తామన్నారు. అనంతరం ఐసీడీటీ సీఈఓను కళాశాల డైరెక్టర్ దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఓఆర్ఎమ్ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డీవీ.రామమూర్తి సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అష్టలక్ష్మీవ్రతం



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

విజయనగరం రూరల్: మండలంలోని దు ప్పాడ గంగానగర్‌లో గల భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో శనివారం అష్టలక్ష్మీ వ్రతం వైభవంగా నిర్వహించారు. దేవాలయ అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, శ్రీనివాస రమేష్ ఆచార్యుల వేదమంత్రాల నడుమ అమ్మవారికి ప్రత్యేక ఊంజల్ సేవ చేపట్టారు. కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ, ఉమాదేవి దంపతులు, నీరజమన్నే, పలువురు భక్తులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం



లక్ష రూపాయల విరాళం అందజేస్తున్న జగన్నాథరావు, తదితరులు

విజయనగరం టౌన్: ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం పైడితల్లి అమ్మవారు ఆలయంలో నిత్యాన్నదానానికి విశాఖ జిల్లా దొండపర్తికి చెందిన జగన్నాథరావు, సూర్యారావు, అప్పలనరసయ్య, పరమేశ్వరరావు, ఈశ్వరమ్మ లక్ష రూపాయల విరాళాన్ని శనివారం అందజేశారు. వారి తల్లిదండ్రులు సూర్యప్రకాశరావు, శాంతామణిల జ్ఞాపకార్థం విరాళం అందజేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సూపర్‌వైజర్ ఏడుకొండలు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రథమ చికిత్సపై అవగాహన అవసరం



ప్రథమ చికిత్సపై అవగాహన కల్పిస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ సిబ్బంది

విజయనగరం ఫోర్ట్: ప్రథమ చికిత్సపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి పి. సత్యం అన్నారు. శనివారం స్థానిక రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయంలో ప్రథమ చికిత్స దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ప్రథమ చికిత్సపై అవగాహన ఏర్పరచుకోవడం వల్ల ఏదైనా విపత్తులు, ప్రమాదాలు సంభవించినప్పుడు బాధితులకు సాయం చేయవచ్చన్నారు. కార్యక్రమంలో వేణుగోపాల్‌రెడ్డి, గౌరీశంకర్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా కోడూరుమాత యాత్ర



మూడవ బలిపూజ సమర్పిస్తున్న విశాఖ అగ్రపీఠాధిపతి మల్లవరపు ప్రకాశ్



బలి పూజలకు హాజరైన క్రైస్తవ భక్తజనం



కోడూరు మాతను దర్శించుకోవడానికి బారులు తీరిన భక్తులు

కోడూరు(బాడంగి): మండలంలోని కోడూరులో వెలసిన అద్భుత మరియ కోడూరుమాత యాత్ర కనులపండువగా శనివారం జరిగింది. మాతను దర్శించుకునేందుకు వేలాదిగా క్రైస్తవులు, ఇతరులు తరలివచ్చారు. కోడూరు ఫాదర్ యుగల్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన యాత్రకు ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పుణ్యక్షేత్ర ఖాళీ స్థలంలో, పూజాబలుల సభాస్థలి వద్ద, ప్రార్థన మందిరం వద్ద, మాతను దర్శించుకునే గుహ వద్ద భక్తుల సందడి నెలకొంది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖకు చెందిన డాక్టర్ రాయల విజయ్‌కుమార్, డాక్టర్ మల్లవరపు ప్రకాష్, డీనరి గురువులతో దివ్య బలి పూజలు చేపట్టారు. బొబ్బిలి డీఎస్పీ సుధీర్ పర్యవేక్షణలో బాడంగి ఎస్‌ఐ ఆర్.జయంతి, పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. వాహనాలను పిన్నవలస జంక్షన్ నుంచి ప్రవేశింపజేసి రామచంద్రాపురం మీదుగా పోనిచ్చి వన్‌వే ట్రాఫిక్ పాటించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

మర్రివలస కొండ ఆక్రమణపై ఆర్‌డీఓ ఆరా!



కొండపైన చదును చేసిన భూమిని పరిశీలించి జేసీబీ డ్రైవర్‌తో మాట్లాడుతున్న తహసీల్దార్, డీటీ

దత్తిరాజేరు: మండలంలోని మర్రివలస కొండ వెనుక భాగం సర్వే నంబరు వన్‌లో మెంటాడ మండలం కుంటినవలస రైతులు ఆక్రమణ చేయడంతో బొబ్బిలి ఆర్‌డీఓ శేష శైలజ శుక్రవారం రాత్రి ఆరా తీశారు. అసలు అక్కడున్న భూములను ఎందుకు చదును చేస్తున్నారో పరిశీలనకు కొండపైకి వెళ్లిన తహసీల్దార్ గురుమూర్తి, డిప్యూటీ తహసీల్దార్ రమేష్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయమై తహసీల్దార్, డీటీ శనివారం మాట్లాడుతూ కొండపై భూమిని చదును చేసిన జేసీబీని పోలీస్‌లకు అప్పగించడం జరిగిందని అన్నారు. బుధ, గురువారాల్లో సుమారు 50 ఎకరాలపైన చదును చేసిన జేసీబీనీ 20 మందికి పైగా రైతుల పేర్లు కూడా సిబ్బంది ద్వారా సేకరించడం జరుగుతుందని చెప్పారు. అక్కడకు రాత్రి సమయాలలో ఇతరులు రాకుండా రెవెన్యూ, పోలీస్ సిబ్బందిని కాపలాగా ఉంచామన్నారు.

ఇదీ అసలు కథ

ఏడేళ్ల కిందట మర్రివలస రెవెన్యూ పరిధిలోని కొండపైన నిర్మించిన 420 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థల సేకరణ చేసినప్పుడు కూడా డీ–పట్టా భూములకు కుంటినవలసకు చెందిన రైతులే నష్ట పరిహారం అధిక మొత్తంలో పొందారు. ఇటీవల గిరిజన యూనివర్సిటీకి 561.91 ఎకరాలు స్థల సేకరణ చేయగా అందులో 180 ఎకరాలు మాత్రమే జిరాయితీ కాగా మిగిలిన డి–పట్టా భూములలో మూడొంతులు నష్ట పరిహారం రూ.కోట్లు కుంటినవలస రైతులకే చెల్లించారు. దీన్ని గుర్తించిన గ్రామస్తులు ఇప్పుడు కూడా ప్రభుత్వం కొత్తగా నిర్మాణాలు చేపడితే కొండ ప్రాంతాల్లో ఉన్న భూములనే సేకరిస్తుందని, మళ్లీ ప్రభుత్వ ధనాన్ని సులభంగా పొందవచ్చని ఆలోచనతోనే ఇలా కొందరు చేస్తున్నారని మరడాం, మర్రివలస గ్రామస్తులు ఆరోపించారు. ఇటువంటి వారిపై తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

సానుభూతి కోసం.. టీడీపీ పాట్లు



విజయనగరంలో అశోక్ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన

- అవినీతికి ప్రజామద్దతు శూన్యం
- స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో చంద్రబాబు అరెస్టుపై టీడీపీ యాగీ
- నిరసనలకు కార్యకర్తలూ దూరం

సాక్షి ప్రతినిధి, విజయనగరం: గత ఐదేళ్ల టీడీపీ పాలనతో విసిగిపోయిన ఉమ్మడి విజయనగరం ప్రజలు 2019 ఎన్నికల్లోనే ఆ పార్టీకి బుద్ధి చెప్పారు. చంద్రబాబుపాలన చాలంటూ వైఎస్సార్‌సీపీకి విస్పష్టంగా మద్దతు పలికారు. రెండు జిల్లాల్లో ఒక్క సీటు అంటే ఒక్క సీటు కూడా ఆ పార్టీ గెలుచుకోలేక చతికిలపడింది. రాష్ట్రానికి ఇదేమి ఖర్మ అంటూ ఒకసారి, ప్రాజెక్టుల సందర్శన అంటూ రెండోసారి చంద్రబాబు ఈ గడ్డపై అడుగుపెట్టినా ప్రజాస్పందన పెద్దగా కనిపించలేదు. ఆ కార్యక్రమాలు కాస్తా కొద్దిమంది కార్యకర్తలకే పరిమితమైంది. ఇప్పుడా కార్యకర్తలు కూడా చంద్రబాబు అవినీతిని సమర్థించలేకపోతున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో ఏ1 నిందితుడైన చంద్రబాబును శనివారం ఉదయం సీఐడీ అధికారులు అరెస్టు చేశారు. దీనిని సానుభూతిగా మలుచుకోవడానికి టీడీపీ నాయకులు నానా యాగీ చేసినా ఫలితం లేకపోయింది. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు ఉదయం నుంచే విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో చర్యలు చేపట్టారు. కొంతమంది నాయకులను హౌస్ అరెస్టు చేశారు. దూకుడుగా వ్యవహరించే కొంతమందిని అదుపులోకి తీసుకొని సాయంత్రం విడిచిపెట్టారు. టీడీపీ నాయకులు చేపట్టిన కొవ్వొత్తులు, కాగడాల ప్రదర్శనలకు స్పందన కొరవడింది. అశోక్‌గజపతిరాజు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలు స్పందన కరువైంది.

హెచ్‌ఐవీపై అవగాహన అవసరం

- జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ సూర్యనారాయణ



మారథాన్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ సూర్యనారాయణ

విజయనగరం ఫోర్ట్: హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ ఎస్.సూర్యనారాయణ అన్నారు. స్థానిక విజ్జి స్టేడియంలో జూనియర్, డిగ్రీ విద్యార్థులకు జిల్లా స్థాయిలో శనివారం నిర్వహించిన రెడ్ మారథాన్‌ను జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్‌ఐవీ వచ్చిన తర్వాత బాధపడే కంటే.. రాక ముందు జాగ్రత్త వహించాలని తెలిపారు. చెడు అలవాట్లుకు దూరంగా ఉండి సత్ప్రవర్తన కల్గి ఉండడం ద్వారా హెచ్‌ఐవీ బారిన పడకుండా ఉండవచ్చునని తెలిపారు. అనంతరం రెడ్ రన్ మారథాన్ పోటీలో గెలుపొందిన వారికి నగదు బహుమతులను అందజేశారు. ప్రథమ స్థానంలో నిలిచిన పి.సాయి రూ.10 వేలు, ద్వితీయ స్థానం సాధించిన ఎస్.అశోక్‌కు రూ.7 వేలు, మరో ఏడుగురు విద్యార్థులకు ఒకొక్కరికి రూ.1000 చొప్పున అందజేశారు. కార్యక్రమంలో సాక్షి గోపాల్‌రావు, మూర్తి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి



విద్యుత్ షాక్‌తో మృతి చెందిన పైడినాయుడు

మెరకముడిదాం: మండలంలోని ఇప్పలవలస గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై ఒక రైతు మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. ఇప్పలవలస గ్రామానికి చెందిన రౌతు పైడినాయుడు శుక్రవారం రాత్రి తన పొలం చేసేందుకు వెళ్లాడు. అయితే అప్పటికే తెగిపడి వున్న విద్యుత్ తీగలను పైడినాయుడు గమనించకపోవడంతో ఆ తీగలు కాలికి తగిలాయి. దీంతో పైడినాయుడు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. పొలానికి వెళ్లిన పైడినాయుడు ఎంతకీ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలానికి వెళ్లి చూడగా పైడినాయుడు పొలంలో విగతజీవిగా పడి వుండడాన్ని గమనించి ఒక్కసారిగా గొల్లుమన్నారు. మృతుడికి భార్య సింహాచలం, ఇద్దరు కుమార్తెలు వున్నారు. పైడినాయుడు వ్యవసాయం చేసుకుంటూ కుటంబాన్ని నెట్టుకొస్తున్నాడు. ఇప్పుడు కుటుంబ పెద్ద దిక్కు మృతి చెందడంతో తాము దిక్కులేని వాళ్లమయ్యామని కుటుంబ సభ్యులు రోదిస్తున్నారు. విషయం తెలుసుకున్న బుధరాయవలస హెడ్ కానిస్టేబుల్ వై.అప్పారావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని చీపురుపల్లి సీహెచ్‌సీకి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు	(100 గుడ్లు)
విశాఖపట్నం	రూ. 475.00
విజయనగరం	రూ. 479.00
శ్రీకాకుళం	రూ. 479.00

బులియన్

విశాఖపట్నం	
బంగారం(24సి. 10గ్రా.)	60,380–00
బంగారం(22సి. 10గ్రా.)	55,350–00
వెండి (కిలో)	80,000–00

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
₹158	₹286	₹ 296

కోతి దాడిలో 12 మందికి గాయాలు



కోతి దాడిలో గాయపడిన కుషాల్

నెల్లిమర్ల: నగర పంచాయతీ పరిధిలో కోతి దాడి చేసిన ఘటనలో 12 మందికి గాయాలయ్యాయి. శనివారం స్థానిక గాంధీనగర్ కాలనీ, శెగిడి వీధి, ధామస్‌పేటలో కోతి దాడి చేసి పలువురుని కరిచింది. స్థానికులు అందించిన వివరాలు.. ఎక్కడ నుంచో కోతి వచ్చిందని దానిని ఆదరించి ఆహారం పెడితే తిని పిల్లలతో ఆడుకుని ఒక్కసారిగా దాడి చేసి గాయపర్చినట్లు తెలిపారు. కోతి దాడిలో 12 మంది గాయపడి స్థానిక సీహెచ్‌సీలో చికిత్స తీసుకున్నారు. అధికారులు వెంటనే స్పందించి కోతి నుంచి కాపాడాలని కోరుతున్నారు.

తగ్గిన కూరగాయల ధరలు



కూరగాయలు విక్రయిస్తున్న వినియోగదారుడు

- కిలో టమాట రూ.20.. అల్లం రూ.120
- ఊపిరి పీల్చుకుంటున్న వినియోగదారులు

భోగాపురం: వారం రోజుల కిందటి వరకు కొండెక్కి కూర్చున్న కూరగాయాల ధరలు దిగివస్తున్నాయి. కొద్ది రోజుల కిందటి వరకు అధిక ధర పలికిన టమాటా ప్రస్తుతం నేలచూపులు చూస్తోంది. రూ.220 నుంచి 20 రూపాయలకు దిగి రావడంతో కొనేందుకు ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారు. అలాగే ఆకాశంలో ఉన్న అల్లం ధర ప్రస్తుతం కిందకొచ్చింది. గతంలో రూ.200 ఉన్న అల్లం ధర నేడు రూ.120కు చేరుకుంది. క్యాప్సికమ్, పచ్చిమిర్చి మాత్రం కిలో రూ.60 ఉండగా బంగాళదుంప, కాళీఫ్లవర్, ముల్లంగి, బీట్‌రూట్ కిలో 40 రూపాయలు పలుకుతున్నాయి. క్యారెట్, వంకాయలు కిలో రూ.35 ఉండగా.. చిక్కుడుకాయలు, క్యాబేజీ, దోసకాయలు కిలో రూ.30.. దొండకాయులు, బెండకాయలు 20 రూపాయలకు విక్రయిస్తున్నారు.

వేధింపులు ఆపాలి



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

విజయన గరం పూల్‌బాగ్: ఆటో డ్రైవర్లపై పోలీసుల వేధింపులు ఆపాలని, అక్రమంగా బనాయించిన కేసులు రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సురేష్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎల్‌బీజీ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, సమస్యల పరిష్కారానికి ఈ నెల 11న చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు టి.సూర్యనారాయణ, టీవీ రమ ణ, జిల్లా కార్యదర్శి బి. సూర్యనారాయణ, పట్ట ణ అధ్యక్ష, కార్యదర్శులు ఎ. జగన్ మోహన్, బి. రమణ, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

తపాలా సేవలు వినియోగించుకోండి..



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న తపాలా శాఖ సిబ్బంది

- పోస్టల్ సూపరింటిండెంట్ సుందరనాయుడు

భోగాపురం: తపాలా శాఖ అందిస్తున్న సేవలను ఖాతాదారులు వినియోగించుకోవాలని ఆ శాఖ సూపరింటిండెంట్ పి. సుందరనాయుడు కోరారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ' ఆధునిక సాంకేతిక సేవల దిశగా అడుగులు వేస్తున్న తపాలా శాఖ – జనంలోకి మనం' అనే అంశంపై ప్రత్యేక మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా తపాలా శాఖ అందిస్తున్న ఎస్‌బీ, ఆర్‌డీ, ఎస్ఎస్ఏ, ఎంఎస్ఎస్‌సీ, పీఎల్ఐ, ఆర్‌పీఎల్ఐ, ఐపీపీబీ వంటి పథకాలపై అవగాహన కల్పించారు. బాలికల కోసం ప్రత్యేకంగా రూపొందించిన సుకన్య సమృద్ధి యోజన పథకం బాగా ప్రాచుర్యం పొందిందని, అలాగే మహిళల కోసం మహిళా సమ్మాన్ సేవింగ్ పథకం వల్ల కూడా మంచి లబ్ధి చేకూరుందని సూపరింటిండెంట్ సుందరనాయుడు తెలిపారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భోగాపురం బ్రాంచ్ పోస్టుమాస్టర్ పప్పల శ్రీనివాసరావు, అసిస్టెంట్ పోస్టుమాస్టర్ రవికుమార్, ఐపీపీబీ మేనేజర్ సతీష్, డీఓపీఎల్ఐ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

రోటరీ ఖోఖో పోటీలకు స్పందన



ఖోఖో పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

విజయనగరం: రోటరీ క్లబ్ విజయనగరం సెంట్రల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువజన మాసోత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన పాఠశాల విద్యార్థుల ఖోఖో పోటీలకు అనూహ్య స్పందన లభించింది. నగరంలోని అయోధ్య మైదానంలో నిర్వహించిన పోటీలకు 40 జట్లు హాజరయ్యాయి. పోటీలను యువజన మాసోత్సవాల చైర్మన్ శంకర్‌రెడ్డి, డైరెక్టర్ బలభద్రుని అశోక్, క్లబ్ అధ్యక్షుడు ఉడత్తు రాజేష్, కార్యదర్శి అరుణ్ ప్రారంభించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని, విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి అవసరమని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగిన పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు యువజన మాసోత్సవాల ముగింపు కార్యక్రమంలో బహుమతులు ప్రధానం చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో అశోక్, ఆరిశెట్టి నగేష్, మంచుకొండ అశోక్, కొల్లా మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణతత్వాన్ని అలవర్చుకోవాలి..



అన్నవితరణ కార్యక్రమంలో పాల్గొన్న యాదవ సంఘ నాయకులు

విజయనగరం పూల్‌బాగ్: కృష్ణతత్వాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని యాదవ సంక్షేమ సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దాడ మధుయాదవ్ అన్నారు. కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా సంఘ అధ్యక్షుడు మాన్యాల కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక కాటవీధి ఎస్సీ హాస్టల్‌లో శనివారం అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ, మానవ సేవే మాధవ సేవని, ప్రతి ఒక్కరూ భగవద్గీత చదవాలని సూచించారు. కార్యక్రమంలో యా దవ సంక్షేమ సంఘ జిల్లా మహిళా అధ్యక్షురాలు గదుల సత్యలత యాదవ్, యాదవ యువజన నాయకులు మన్యాల శ్రీనివాస్ యాదవ్, నమ్మి గోపి యాదవ్, వద్దే రవికుమార్ యాదవ్, పడగల బంగార్రాజు యాదవ్, బమ్మిడి ఎల్లారావు యాదవ్, ముచ్చు శేఖర్ యాదవ్ బూడి పైడ్రాజు యాదవ్, గాజులరేగ యాదవ సంఘ నాయకులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామికి పూలంగిసేవ



జామి: మండలంలో ని భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ వద్ద వేంకటేశ్వస్వామి ఆలయంలో స్వామివారికి ఆలయప్రధాన అర్చకులు వరప్రసాద్ ఆచార్యుల ఆధ్వర్యంలో శనివారం పూలంగిసేవ నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

12,13న మండల స్థాయి స్కూల్ గేమ్స్

పూసపాటిరేగ: ఈ నెల 12,13వ తేదీలలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖాధికారి బి. పాపినాయుడు తెలిపారు. శనివారం స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో మండలంలో ఉన్న పీఈటీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల కేంద్రంలోని ఎస్‌పీఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో అండర్–14, అండర్–17 కేటగిరీలలో పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అండర్–14 కేటగిరీ క్రీడలలో పాల్గొనదలచిన విద్యార్థులు 1.1.2010.. అండర్–17 కేటగిరీ క్రీడలలో పాల్గొనదలచిన విద్యార్థులు 1.1.2007లోపు జన్మించి ఉండాలన్నారు. ఖోఖో, కబడ్డీ, అథ్లెటిక్స్, వాలీబాల్, త్రోబాల్, బ్యాడ్మింటన్, బాల్‌బ్యాడ్మింటన్, యోగా వంటి క్రీడాంశాలు ఉంటాయన్నారు. సమావేశంలో పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

■ ONE SITTING 10th, 12th, B.A., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., B.Ed., BBA, BCA, MBA, Nursing Pharmacy, Dip. In VET. B.Tech., from Recog., Universities in India. (for Discontinued) Exams in September/October ✆ : 73383 76874 [R-98]

FLAT FOR SALE

■ 2 BHK 1055 Sft Flats For Sale Pradeepnagar, VZM. Ready to Occupy N/E/W Facings with Car parking, Lift, Generator. Ph : 99635 51623, 98494 06219 [V-2121]

■ 2BHK Flat for Sale, Dasanna peta, Near Rythu Bazar, Car Parking, Ph: No. 7989533946 [HA-4434]

PLOT FOR SALE

■ మీ బిడ్డల భవిష్యత్తు కోసం తక్కువ పెట్టుబడి, ఎక్కువ లాభం ఆశించండి. మన విజయనగరంలో బొండపల్లిలో పైడితల్లి అమ్మవారి దీవెనలతో, ఫలవృక్షాలతో అమ్మకం. ఫోన్ : 97040 53136 [V- 10965]

■ Near Bhogapuram 400 Sq.Yards East Facing, VUDA Approved Plots For Sale. Ph : 90101 97197 [V- 2113]

■ వాసవి లే అవుట్, విజయనగరం నందు 220 Sqyds అప్రూవ్డ్ లే అవుట్ సైట్, డైరెక్ట్ రిజిస్ట్రేషన్. కేవలం 22 లక్షలు మాత్రమే. సంప్ర : 92466 24248 [V-797401]

WANTED SITE FOR DEVELOPMENT

■ Wanted Sites for Development (Apartments, Villas, Layouts 300 Sq. Yards to 30 Acre's) Madhurawada to Bhogapuram, Vizianagaram Areas. Ph : 96667 47466 [V-794598]

BUSINESS OFFER

■ Old Mumbai ICE Cream (Pure Natural ICE Cream) Franchisee invited - AP, 9 Stores in Hyderabad. Pl Call: 9160219191 [HA-3873]

■ మార్కెటింగ్ రంగంలో వున్నవారికి పార్ట్ టైంగా మంచి అవకాశం. టూరిజం మరియు డిజిటల్ బిజినెస్ ద్వారా ఆదాయం పొందే అవకాశం. ఫోన్ : 83411 65989, 91773 88289 [V- 11070]

■ మీ వ్యాపారం ఏది అయినా భాగస్వామిగా 3 నుండి 5 లక్షల వరకు పెట్టుబడి పెట్టబడును. మినిమం 2 సం॥ల అగ్రిమెంటుతో లేదా మీ వ్యాపారం పూర్తిగా అమ్మదలచిన / లీజుకు సంప్ర : 99634 40134 [V- 11071]

■ We are planning to Produce New You Tube Chanel with Web series. We need writers, Directors, DOP Circle, Editors, etc, or any running You Tube Chanel need producer we are ready to invest. Talented & Must intersted candidates Mail us with her / him profiles. ID : tanviksree06@gmail.com [V- 11073]

WANTED

■ విజయనగరం లోకల్‌లో ఉన్న నిరుద్యోగులు, గృహిణులు,ఏజెంట్లు ఆయుర్వేదిక్‌లో పనిచేసేవాళ్ళు కావాలి. రోజుకు గంట కేటాయించినచో రూ.200 నుండి రూ. 500 సంపాదించవచ్చు. కాంటాక్ట్ నెం. 9494918423 [S-1191124]

■ పార్వతీపురంలో కొత్తగా Open చేసిన యాపిల్ ఫార్మసీలో పనిచేయుటకు మెడికల్ షాపులో work చేసిన అనుభవం ఉన్న పురుషుడు -1, మహిళ-1 అర్జెంటుగా కావలెను. 10-30% Salary Incriment. 8466844849, 91601 66888 [S-1195678]

■ భారత్ బ్యాంకులో టెలికాలర్స్‌గా పనిచేయుటకు తెలుగు ధారాలంగా మాట్లాడగల 10వ తరగతి చదివిన 23 సం॥ లోపు స్త్రీలు కావలెను. ఫోన్ : 98855 73731 [V-794596]

■ Wanted Collection Executives For Reputed Banks Loans Collection for Vizag, Vijayanagaram, Rajahmundry, Kakinada, Eluru, Bheemavaram, Amalapuram, Guntur Locations. Ph : 93814 11091 [V- 583]

■ శ్రీ గాయత్రి కుసుమంచి సూపర్‌మార్కెట్ నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ (Sales Girls) విజయనగరం స్థానికులు కావలెను. రైతుబజార్ ఎదురుగా దాసన్నపేట. ఫోన్ : 79893 03314, 92478 91603 [V-1741]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 8186055849. [M-1221611]

■ ఉచిత నైపుణ్యత శిక్షణ ఇవ్వబడును, వెల్డింగు, ఫిట్టర్ కోర్సులకు ట్రైనింగు ఇవ్వబడును. సంప్ర : 79813 36432, 83746 60705, 85559 29179 [V-797311]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోమ్ (AP No.1) విజయవాడ. ఇండ్లలో ముసలివారికి సేవ చేయులకు M/F కావలెను. భోజనం+వసతి కలదు. జీ: 15-16 వేలు ✆ 960 320 3355, 8247 500 792 [B-1206735]

■ కేర్ టేకర్స్, ఆయాలు, నర్సులు, ప్రముఖుల ఇళ్ళ వద్దనే ఉండి వృద్ధులను, బెడ్ పేషెంట్లను చూసుకొ నుటకు M/F కావలెను. Sal: 14-20K వసతి + భోజ నం, విజయవాడ ✆ 91608 35559, 78158 35561 [B-385]

■ రామకృష్ణ గ్రూపు, Hyd, VJA, బెంగుళూరు, చెన్నై కొరకు సూపర్‌వైజర్లు, టీం లీడర్లు, అడ్మిన్స్, మేనేజర్లు కొరకు Ex. ఆర్మీ స్టాఫ్ కావలెను. భోజనం+వసతి+మంచి జీతం కలదు ✆ 94916 51122, 94918 21122 [B-1206736]

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి+ భోజనం, జీతం 18K, హైదరాబాద్ ఫోన్:9640258899, విజయవాడ:9640648899 [HA-590]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (APNo.1) హైదరాబాద్ లో శ్రీమంతుల ఇండ్లలో ముసలివారికి సేవచేయుటకు M/F కావలెను, భోజనం+వసతి, జీతం 15 -16వేలు, ఫోన్ : 9618802390, 9912611122 [H-788525]

■ Wanted Diplomo Civil Holder for Working at Bank Valuers Office @ VZM, SKLM, 2 Wheeler Must Pref : Bank Valuer Asst,. Ph : 99899 76995 [V-797313]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.